www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 17 నవంబర్ 2022
5
అన్నమయ్య

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

గృహ నిర్మాణ పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాల్లో 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ళు' కార్యక్రమం అమలులో భాగంగా కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో జిల్లాలో గృహనిర్మాణాల ప్రగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా గృహ నిర్మాణాలను శరవేగంగా నిర్మిస్తూ రెండవ స్థానంలో ఉందన్నారు. అర్హులైన వారందరికీ అభివృద్ధి పలాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. జగనన్న కాలనీలలో ఇంటి పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకునే విధంగా సచివాలయ ఉద్యోగి నుంచి పైస్థాయి అధికారి వరకు లబ్ధిదారులను చైతన్యం చేయాలన్నారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక రూపాయి మాత్రమే ఇళ్లకు పేమెంట్ చేశారని, అలాంటి వారికి ఇల్లు మంజూరు కావటం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో రూ.3 వేల మాత్రమే బేస్‌మెంట్ బిల్లులు తీసుకున్నారని, మళ్లీ ఆ తర్వాత బిల్లులు జమ చేయలేదని గడప గడప కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. గడపగడప కార్యక్రమం వెళ్లిన సందర్భంలో చాలా మంది ప్రజలు మండల కేంద్రంలో ఇళ్లు అడుగుతున్నారన్నారు. జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య డ్యామ్ నిరాశ్రయులు 600 మందికి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలోని జగనన్న కాలనీ లే అవుట్ కాలనీల్లో అధికారులు బాధ్యత తీసుకొని ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం నీటి సదుపాయం కల్పించాలన్నారు. 11 వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. తమ నియోజకవర్గంలో 8,000 మంది లబ్ధిదారులు అర్హత కలిగి ఉన్నారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద 31 లక్ష మందికి ఇంటి పట్టాలు ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఇంటి స్థలం కోసం పట్టాలిచ్చి కోర్టు కేసులతో స్టే తెచ్చిన వాటికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించేలా చూడాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ రాయచోటి సమీపంలోని నారాయణరెడ్డిపల్లి లే అవుట్‌లో చాలా ప్రగతి ఉందన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 73,756 ఇళ్లు మంజూరు కాగా 66,191 ఇళ్లు రిజిష్టర్ చేసుకున్నాని 90 శాతం మేర 65,438 ఇళ్లను మొదలు పెట్టారని చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఎండి శివప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, హౌసింగ్ పీడీ సాంబశివయ్య, హౌసింగ్ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు. **నారాయణరెడ్డిపల్లె కాలనీ సందర్శన :** పట్టణ పరిధిలోని నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీలో చేపడుతున్న గృహ నిర్మాణాలను మంత్రి జోగి రమేష్ సందర్శించారు. 28 వేల ఇళ్లున్న పట్టణ సమీపంలోని నారాయణరెడ్డిపల్లెలో 7 వేల ఇళ్లను అన్ని వసతులతో నిర్మిస్తున్నామని చెప్పారు. రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులును కల్పించామని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగతున్నాయన్నారు. అన్ని మతాలకు సంబంధించిన ఆలయాలను నిర్మింపచేస్తామని, పాఠశాలలు, బస్ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు.

సచివాలయం.. సేవలకెన్నడు సిద్ధం..?

- మంజూరైన భవనాలు 414... పూర్తయినవి 246
- వివిధ దశల్లో ఉన్నవి 168
- డిసెంబర్ నాటికి పూర్తి అసాధ్యమే?

ఆగిపోయిన సచివాలయ భవన నిర్మాణ పనులు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. ఇందు కోసం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో పక్కా భవనాలు నిర్మించేందుకు అట్టహాసంగా పనులు ప్రారంభించారు. కొన్ని పునాదుల దశలో ఉంటే, మరికొన్ని భవనాలు పూర్తయినా అందుబాటులోకి రాని పరస్థితులు నెలకొన్నాయి.

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, రైతులకు అన్ని రకాల సేవలు ఒకేచోట అందించాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాటికి సంబంధించిన భవన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యం, కొన్నిచోట్ల స్థలాల సేకరణ, కోర్టు వివాదం, పలు కారణాల వల్ల సచివాలయం భవన పనులు మందకొడిగా సాగుతున్నాయి. జిల్లాలో 414 రైతు భరోసా భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 246 భవనాలు మాత్రమే పూర్తిచేశారు. ఐదు భవనాలకు కనీసం పునాదులు కూడా తీయలేదు. సరైన వసతి లేకపోవడంతో వ్యవసాయ శాఖతోపాటు ఇతర శాఖలకు చెందిన భవనాల్లో తాత్కాలిక వసతి కల్పించారు. ఉపాధి హామీ పథకం (కన్వర్జెన్సీ) నిధులతో సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయం నిర్మాణ పనుల బాధ్యతను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. గత ఏడాది మేలో ఒక్కో భవన నిర్మాణానికి రూ.40 లక్షల చొప్పున జిల్లాలో 414 భవనాలకు రూ.165.60 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి మంజూరు చేశారు. తరువాత టెండర్లు పిలిచి నిర్మాణ పనులు అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లాలో 5 చోట్ల భూవివాదాలు, కాంట్రాక్టు ముందుకు రాక పోవడం వంటి పలు కారణాలతో పనులు ఇంత వరకు ప్రారంభించలేదు. మట్టి తీసినవి, పునాదులు 13, గోడలు 29, స్లాబ్ 35, పూతలు 65 వివిధ దశలలో నిలిచి పోయాయినాయి. ఇప్పటివరకు 59 శాతం పూర్తయింది. మిగిలిన 41 శాతం పూర్తి కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందోనని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన పనులకు సకాలంలో బిల్లు అందడం లేదని కాంట్రాక్టర్లు వాపో తున్నారు. ప్రజలకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఎవరూ లేకపోవడం, సిబ్బంది ఇరుకు గదులలో విధులు నిర్వహించడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. డిసెంబర్ చివరికి 100 శాతం పూర్తి చేయాలని ప్రభుత్వం పేర్కొంటుంది. సకాలంలో ప్రజల కు సచివాలయం భవనాలు పూర్తిస్థాయిలో అవుతాయో లేదో వేచి చూడాల్సిందే.

నిర్మాణ పనులు పూర్తి చేస్తాం

జిల్లాలో సచివాలయం భవన నిర్మాణ పనులను డిసెంబర్‌కి పూర్తి చేయడానికి నిర్మా ణం వేగవంతం చేస్తున్నాం. వారంలో ఒకసారి మండల ఇంజి నీర్లతో సమీక్షించి నిర్మాణాల పనులు అడిగి తెలుసు కుంటున్నాం. ప్రస్తుతం బిల్లు సకాలంలో అందుతున్నాయి. డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో సచివాలయాలు భవన నిర్మాణాలను పూర్తిచేయ డానికి అన్ని చర్యలు తీసుకుంటుకున్నాం

- వి.సురేష్ కుమార్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి, రాయచోటి.

నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు, సిఐటియు నాయకులు

క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పట్టుపరిశ్రమ కేంద్ర ఆవరణలో క్లాప్ డ్రైవర్లు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబరు 7 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని చెప్పారు. రాష్ట్రంలో ఏడు జిల్లాలలోని మున్సిపాలిటీల్లో ఇళ్ల నుంచి చెత్త సేకరణ, తరలిం పునకు క్లాప్ డ్రైవర్లను రెడ్డి ఎంటర్ ప్రైజస్ యాజమాన్యంకు పలుమార్లు విన్న వించినా ఫలితం శూన్యమన్నారు. అనివార్యంగా విధులు బహిష్కరణ చేసి న్నట్లు తెలిపారు. క్లాప్ డ్రైవర్ల యూనియన్ నాయకులు ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ సమ్మె మొదటి రోజున కడప కమిషనర్ జోక్యంచేసుకుని పది రోజుల్లో పరిష్కారానికి హామి ఇచ్చారని, రాయచోటిలో ఆ పరిస్థితి లేనందున సమ్మెను నివరదికంగా చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో అబ్దుల్లా, నరేంద్ర, అయ్యప్ప, చంద్రశేఖర్, లోకేష్, సుధాకర్‌తో పాటు పలువురు క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రకృతిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రకృతి పరోపకారం వల్ల కలిగే లాభనష్టాల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని అభ్యుదయ రైతు ప్రకృక్ష్మితి వనం ఎంసివి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి పూర్వీకుల ఆహార అలవాట్లు ఆరోగ్యం వంటివి మరిచిపోయారని తెలిపారు. నేటి యువత పిజ్జా, బర్గర్లు, పెప్సీ, కోకా కోల, తంసప్ వంటి ఆరోగ్యాన్ని పాడుచేసే పానీయాలకు అలవాటు పడుతున్నారన్నారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రకృతిని ఆస్వాదించడం కలిగే లాభనష్టాలను మరియు పరోపకారం వల్ల కలిగేతలను విద్యార్థి దశ నుండే గ్రహించాలని ఆయన అన్నారు. విద్యార్థులు కొని తమ తల్లిదండ్రులు సైతం మార్చే విధంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పని చేయనప్పుడు జీతాలు ఎలా వస్తాయి? : డ్వామా పీడీ

ప్రజాశక్తి - గాలివీడు

ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా పనిచేయకపోతే జీతాలు ఎలా వస్తాయని డ్వామా పీడీ మద్దులేని ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు లక్ష్యం మేరకు పని కల్పించాలన్నారు. ఎందుకు లక్ష్యం మేర పనిచేయడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు. ఉపాధి హామీ లక్ష్యం నెరవేర్చడంలో మండలం చాలా అట్టడుగా స్థానంలో ఉందని పేర్కొన్నారు. హార్టికల్చర్, హౌసింగ్‌లో బిల్లులు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. గతంలో 11 వందల మంది కూలీలు ఉపాధి పనులు చేసేవారని, ఇప్పుడు వారి సంఖ్య చాలా తగ్గిందని పేర్కొన్నారు. వెంటనే కూలీల సంఖ్య పెంచి వారికి పనులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఒలు సంపత్, ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ మద్దిలేటి

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య.

సరైన పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధిని అరికట్టవచ్చు

- డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సరైన పౌష్టికాహారం తీసుకోవడం వలన క్షయవ్యాధిని అరికట్టవచ్చునని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మదనపల్లి ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టిబి ముఖ్త్ భారత్ కార్యక్రమంలో క్షయవ్యాధి గ్రస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధిని మొదటి దశలో గుర్తించి సరైన వైద్య సేవలతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని మొదటి దశలో గుర్తించి సరైన వైద్య సేవలతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వలన వ్యాధిని నయం చేసుకో వచ్చునన్నారు. టిబి వ్యాధి సోకితే భయపడాల్సిన అవసరంలేదని, మందులు వాడడం వలన త్వరగా నయం అవుతాయని తెలిపారు. బిడి, సిగరెటు, మందు, పొగాకు తదితర వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి, కలికిరి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సరితలు ప్రతి నెల పది మంది క్షయవ్యాధి రోగులకు సరిపోయే పౌష్టికాహారంకు ఆర్థిక సహాయాన్ని ధాత్రి ఫౌండేషన్ ద్వారా జీవితకాలం అందిస్తామన్నారు. అనంతరం 50 మంది క్షయవ్యాధి గ్రస్తులకు రూ.500 విలువ చేసే నెలకు సరిపడా 30 కోడిగ్రుడ్లు, బెల్లం, రాగిపిండి, గోధుమపిండి, తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఒ శైలజ, స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజా బేగం, టిబి యూనిట్ అధికారి రమేష్ బాబు, ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి, డాక్టర్ సోని, ధాత్రి టీం సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది సుధాకర్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి : ఎఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం అంకిత భావంతో చదువుకోవాలని ఎఎస్‌పి డాక్టర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరచి వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు స్నేహ, సోదరభావంతో మెలగాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు, నేర పూరిత ఆలోచనలకు పాల్పడరాదని తెలియజేశారు. ప్రతి కళాశాలలోనూ ర్యాగింగ్ నిషేధించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ 1997 యాక్ట్ ప్రకారం దాడి చేయడం, ఆత్మ హత్యలకు ప్రేరేపించడం, మాట్లాడటం, ముఖకవళికలతో వేధించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రతి విద్యార్థి తనకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని రాణించాలని తద్వారా కుటుంబానికి, తల్లిదండ్రులకు, ఆర్థికంగా ఆసరాగా నిలబడాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను సోషల్ మీడియా, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని తెలియజేశారు. సెల్ ఫోన్‌ను అవసరం మేరకు ఉపయోగించుకొని సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలియజేశారు. క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-సుండుపల్లి

ండల కేంద్రంలోని రాయచోటి ప్రధాన రహదారి ఈడిగపల్లి సమీపంలో బుధవారం సాయంత్రం ఎస్ఐ రామకృష్ణ వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా, పరిమితికి మించి వాహనాలపై వెళ్తున్న వారిని ఆపి కౌన్సెలింగ్ ఇచ్చారు. అధిక వేగం ప్రాణాంతకం అని సూచించారు. ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాల నడుపుతున్న పలువురికి జరిమానా విధించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో వేగంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు, జరిమానా తప్పవని హెచ్చరించారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లతో ప్రమాదం

- విద్యుత్ రెగ్యులేటరీ చట్టాన్ని తిప్పికొట్టాలి
- రైతు సంఘం సెమినార్‌లో వక్తలు వెల్లడి

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/కడప అర్బన్

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్‌మీటర్లను బిగించడం ప్రమాదకరమని, భవిష్యత్‌లో ఉచిత విద్యుత్ ఎత్తివేతకు దారితీస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన 'వ్యవసాయ రంగ సంక్షభం–పరిష్కార మార్గాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలోని 1.50 లక్షల వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వ్యవసాయబోర్ల మీటర్లకు ఆటో డెబిట్ చేస్తామనడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలోని హంద్రీనీవా ఎత్తిపోతలకు కరెంటు బిల్లు చెల్లించక పోవడంతో నిలిపేయడం తెలిసిందేనన్నారు. సెల్, కేబుల్ టీవీల కనెక్షన్ల తరహాలో బిల్లు లేకపోతే కరెంటు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగం మనుగడకు అవసర మైన రుణ విమోచన చట్టం, ఉచిత విద్యుత్ చట్టం, గిట్టుబాటు ధరల చట్టం అమలు చేయడం మీద ఆధారపడి ఉందన్నారు. దీనికితోడు వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో స్వామినాథన్ సిఫా రసులు అమలు చేయాలన్నారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యా మ్నాయ ప్రణాళికను అమలు చేయాలన్నారు. దేశంలో వ్యవసాయ బోర్లకు మీటర్ల ఏర్పాటుకు రూ.1.27 లక్షల అవసరమవుతాయని చెప్పారు. విద్యుత్ వినియోగాన్ని లెక్కించడానికి సబ్‌స్టేషన్లలో మీటర్లు ఉన్నాయని, ప్రత్యేకంగా మీటర్ల అవసరం లేదని తెలిపారు. ఢిల్లీ రైతాంగ చర్చల సందర్భంగా విద్యుత్ రెగ్యు లటేటరీ చట్టాన్ని రైతు లను సంప్రదించిన అనంతరం ముందుకెళ్తామని చెప్పి, స్టాండింగ్ కమిటీకి పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కొత్త కనెక్షన్ అడిగిన వారికి స్మార్ట్‌మీటర్లు బిగించకుండా కనెక్షన్ ఇవ్వొద్దని గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. రాయలసీమ జిల్లాల్లో 4.50 లక్షల ఎకరాలకు మాత్రమే నికరజలాలు ఉన్నాయన్నారు. తెలుగుగంగ, గాలేరు–నగరి–2, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్–2, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేస్తే 27 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. కెఎస్ఆర్ఎం మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబులరెడ్డి మాట్లాడుతూ రైతాంగం తమ పిల్లలకు వ్యవసాయక్షేత్రాల్లోకి దించితేనే అనుభవంలోకి వస్తుందని తెలిపారు. కష్టనష్టాలను లెక్క చేయకుండా రైతు వ్యవసాయం సాగిస్తున్నానే ఉంటారన్నారు. అటువంటి వాళ్ల శ్రమతో దేశం ముందుకు సాగుతోందన్నారు. అటువంటి రైతాంగాన్ని సాధ్యమైన మేరకు ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మట్లాడుతూ రైతాంగం సమిష్టిగా పోరాటాలతోనే పాలకుల్లో కనువిప్పు కలుగుతుందని తెలి పారు. వాణిజ్యవేత్తలు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు నిర్ణయిం చుకుంటే, రైతు ఉత్పత్తులకు రైతాంగం ధరల నిర్ణయం చేసే రోజులు రావాలని ఆకాంక్షించారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ శివారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం రైతులను ఆత్మహత్యల వైపు నెడుతోందన్నారు. టమోటా రూపాయి అమ్ముతోందని, రైతు మార్కెట్ విపణికి సరుకు తీసుకురాని మరుసటి రోజే ధరలు మండు తాయని, ఎక్కడి నుంచి మార్కెట్లోకి సరుకు వస్తుందో పాలకులకు తెలియాలన్నారు. ఇటువంటి దళారీ వ్యవస్థ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతోందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు భరోసా కల్పించే ఆర్‌బికెలు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, కార్యదర్శి దస్తగిరిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, మనోహర్, రామ్మోహన్, కె.శ్రీనివాసులరెడ్డి, పాపిరెడ్డి, చంద్రా రెడ్డి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాసరావు

విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న డిఇఒ రాఘవరెడ్డి

జడ్పీ పాఠశాలలో డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నందలూరు

మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం డిఇఒ వై.రాఘవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాలలోని రెండవ తరగతి విద్యార్థుల ఆంగ్ల పఠనా నైపుణ్యాలను పరిశీలించి, చిన్నచిన్న ఆంగ్ల వాక్యాలను బోర్డుపై రాయించారు. జడ్పీ పాఠశాలలో 10వ తరగతి తెలుగు మీడియం విద్యార్థులకు పుణ్యవతి అనే ఉపాధ్యాయులు సోషియల్ పాఠాన్ని బోధిస్తున్న గదిలోకి ప్రవేశించి, వెనుక బెంచీలో కూర్చొని పరిశీలించారు. ఉపాధ్యాయులు పుణ్యవతికి సోషియల్ పాఠాన్ని బోధించుటలో పాటించవలసిన కొన్ని మెలకువలను తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవితో కళాశాలలో చేపట్టవలసిన రెండో విడత నాడు నేడు పనులు పురోగతి గురించి విచారించారు. త్వరితగతిన మంజూరైన అన్ని రకాల పనులను కళాశాలకు కేటాయించిన స్థలంలో మొదలుపెట్టి సకాలంలో పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ కార్యాలయ ఎపిఒ ఎం.శ్రీహరి, ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అల్లం అశోక్ కుమార్, రాజంపేట రీజినల్ కన్వీనర్ ఎం.వి.సుబ్బారెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు చక్రపాణి, శివ వరప్రసాద్, కృష్ణయ్య, శివయ్య, కుసుమాబాయి, రాధ, సిఆర్‌పిలు అరుణజ్యోతి, సునీత పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గౌడ సంఘ సభ్యులు

ప్రజాశక్తి-చిన్నమండెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా గౌడ సంఘ సభ్యులు ఆయన్ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని గౌడ వర్గం చాలా వెనుకబడి ఉన్నారని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

'సీమ' అభివృద్ధికి ఐక్య ఉద్యమం

సదస్సులో సిపిఎం పిలుపు

పది అంశాలపై తీర్మానం

ప్రజాశక్తి-అనంతపురం

అత్యంత వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధికై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి–ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. ఈ సదస్సు బుధవారం నాడు ముగిసింది. అనంతరం సదస్సులో చర్చించిన అంశాలు, తీర్మానాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌లు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటుతనం, సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు. తీర్మానాల వివరాలు ఈ విధంగానున్నాయి.

తీర్మానాలివే...1.రాయలసీమ సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.50 వేలకోట్లు కేటాయించాలి. మూడు సంవత్సరాల్లో ఈ నిధులు ఖర్చు పెట్టాలి. 2.రాయలసీమలోని ప్రతిపాదిత ప్రాజెక్టులన్నీ మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలి. ఈ ప్రాంత సాగుభూమికి సంవత్సరానికి ఒక్క పంటకైనా నీరివ్వాలి. 3.రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 సంవత్సరాలు పన్ను రాయితీ కల్పించాలి. 4.కడప జిల్లాలో ప్రభుత్వరంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి. 5.అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యా లయం, బెల్, నాసిన్ సంస్థలు పూర్తి చేయాలి. కర్నూలులో రూ.400 కోట్లతో ట్రిపుల్‌ఐటి, రైల్వేకోచ్ నిర్మాణ పరిశ్రమ స్థాపించాలి. తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై–విశాఖ పారిశ్రామిక కారిడార్ హామీ అమలు చేయాలి. 6. వృత్తిదారులకు రక్షణ కల్పించాలి. చేనేతలో 11 రకాల రిజర్వేషన్లు అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ పటిష్టంగా అమలు జరపాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా ఈ తరగతుల అభివృద్ధికి, స్వయం ఉపాధికి నిధులు కేటాయించాలి. 7.హంద్రీనీవాకు 80 టిఎంసిలు నీరు కేటాయించాలి. పిల్ల కాలువలు తవ్వి ఆయకట్టుకు నీరివ్వాలి. 8.రాయలసీమలో మైనింగు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలి. మైనింగు ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం రాయలసీమ ప్రాంతాభివృద్ధికి కేటాయించాలి. 9.గత ప్రభుత్వ శాసనసభలో రాయలసీమకు ప్రకటించిన అభివృద్ధి పథకాలను పూర్తి చేయడంతోపాటు, కొత్త పరిష్కార చర్యలను చేపట్టాలి. 10.కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పజెప్పే విధానాన్ని ఆపాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మిగులు భూమిని పేదలకు పంచాలి.

బురదమయంగా మారిన రెడ్డిపల్లెలోని ఓ వీధి

కుంటలను తలపిస్తున్న రహదారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రెడ్డిపల్లె గ్రామంలో ఏ రోడ్డు చూసినా కుంటలను తలపిస్తున్నాయి. పంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పట్టుకొమ్మలని ప్రభుత్వం చెబుతోంది. క్షేత్రస్థాయిలో మాత్రం కనీసం మట్టి రోడ్డుకు కూడా నోచుకోని దుస్థితి ఏర్పడింది. వర్షం వస్తే వీధి రోడ్డు జలమయం అవుతుంది. నీరు కొద్ది రోజులు ఉండటం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. సచివాలయం గ్రామంలో ఉన్నా ఏ అధికారి పట్టించుకోవడం లేదు. మండలాధికారులు, రాజకీయ నాయకులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. రోడ్లపై ఎక్కువగా రోజులు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందిన వ్యాధులకు దారితీస్తోంది. ఇప్పటికైనా మురుగునీటి సమస్య నుంచి రక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మృతుని కుటుంబానికి బత్యాల పరామర్శ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇటీవల ఎన్టీఆర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన బాలుడు హర్షవర్ధన్ కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు పరామర్శించారు. మృతుడి స్వగ్రామమైన డిబిఎన్ పల్లె అరుంధతివాడలో ఇంటి వద్దకు వెళ్లి మృతుడి తండ్రి సుబ్బయ్యను పరామర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జడ శివ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- కలకడ

గర్భిణులు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేపించాలని వైద్యాధికారి జవహర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీలో 104 ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు కావలసిన పోషకాహార విలువలను తెలియచేసారు. వారు ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కాన్పు సమయంలో సురక్షితమైన ప్రభుత్వ కేంద్రాల్లో కాన్పులు కావాలని వారికి తెలియజేశారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కోరింత దగ్గు, పోలియో క్షయ మసూచి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకొని ముందుగానే వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని ఆదేశించారు ఈ నెల 15 నుండి వచ్చే నెల 5 వరకు జరిగే సిడిసి లెప్రసీ సర్వేని ఎగుపాలెంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కార్యకర్తలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, హెల్త్ సూపర్వైజర్ ముజీబ్ బాషా, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, ఎంఎల్హెచ్పి బి.అశ్విని, ఆశా కార్యకర్తలు సుశీల భాయి, నరసమ్మ, రామలక్ష్మి బాయి, హైమావతి, 104 డేటా ఎంట్రీ రోజా, పైలట్ రమేష్ పాల్గొన్నారు.

ప్రతిభ చూసిన విద్యార్థులకు మెమోంటో ఇస్తున్న ప్రిన్సిపల్ మునిస్వామి

క్విజ్ పోటీల్లో 'ఆదర్శ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామసముద్రం

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి కౌశల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్ తెలిపారు. 8వ తరగతి చదువుతున్న స్వాతి, 9వ తరగతి తేజమాల, 10వ తరగతి ఉదయ్ కిరణ్ ప్రత్యేక ప్రతిభ కనబరచి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడంతో పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులను మెమోంటోలతో సత్కరించారు.

నారా లోకేష్‌ను సన్మానిస్తున్న రాంప్రసాద్‌రెడ్డి

నారా లోకేష్‌ను కలిసిన మండిపల్లి

ప్రజాశక్తి - రాయచోటి

విజయవాడలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాయచోటి, అన్నమయ్య జిల్లాలోని పలు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. రాబోయే కాలంలో వైసిపి చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి రాయచోటి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని పలు సూచనలు చేశారు. రాయచోటి నియోజకవర్గంలో టిడిపికి ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని లోకేష్ ఆయనకు భరోసా ఇచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి- వీరబల్లి

ప్రజలకు తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యం అని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి తెలియజేశారు. మండల పరిధిలోని మట్లి పంచాయతీ బత్తిన వాండ్లపల్లిలో ప్రభుత్వ ఎస్ బోరు కొనేళ్లుగా చెడిపోవడంతో ఆయన స్పందించి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు నీటి కష్టాలు లేకుండా చూస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తనదృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా ముమ్మరం చేయిస్తానని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పచంయాతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ రాజగోపాల్ రెడ్డి, ధర్మారెడ్డి, సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ నాగార్జునాచారి

పాలిసెట్ ఫెస్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కలికిరి

విద్యార్థులు అన్ని రంగాలలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సూచించారు. బుధవారం కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2022ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 24 ప్రభుత్వ, ఏడేడ్, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 172 మంది పాల్గొని 76 ప్రాజెక్టులకు గాను 114 మంది అబ్బాయిలు, 58 మంది అమ్మాయిలు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాలలో విద్యార్థిని విద్యార్థులు మంచి నైపుణ్యం పెంపొందిం చుకోవా లని, అప్పుడే భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు లభించి అభివృద్ధి పథంలో పయనిస్తారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రీజనల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి, వివిధ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల

కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

కబడ్డీ జట్టుకు మిట్స్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి:-కురబలకోట

మదనపల్లె మిట్స్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న విద్యార్థులు అనంతపురం జెఎన్‌టియు కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జెఎన్‌టియుఎ ఇంటర్ యూనివర్సిటీ మహిళల కబడ్డీ టీంలో బి.టెక్ రెండవ సంవత్సరం విద్యార్థులు రమ్యశ్రీ, మానస, బాలుర జట్టుకు బి.టెక్ నాల్గవ సంవత్సరం విద్యార్థులు సురేష్ ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్ అభినందనలు తెలియాజేశారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదువు తున్న నిరుపేద అనాధ విద్యార్థులకు పెద్దమండ్యంకు చెందిన మస్తాన్ వల్లీ, ఇమ్రాన్ మరియు వారి మిత్రుల సహకారంతో వారికి నిత్యావసర సరుకులు, బట్టలు, గ్యాస్ అందచేశారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాథలైన చదువు తున్న విద్యార్థులకు తమవంతు సహాయం చేస్తామని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామంజుల నాయిక్ ఉపాధ్యాయులు హరి, నాగంజినేయులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న డాక్టర్లు సానేశేఖర్, మనోజ్‌చంద్ర

కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - పుల్లంపేట

కుష్టు వ్యాధిపై మండలంలో ఇంటింటి సర్వేను డాక్టర్ సానే శేఖర్, డాక్టర్ మనోజ్ చంద్ర పరిశీలించారు. మండల పరిధిలోని కొత్తపేట, కొమ్మనవారిపల్లి గ్రామాల పరిధిలో ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధిని కనుగొని చికిత్స అందిస్తే వ్యాధి నయమవుతుందని పేర్కొన్నారు. వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా మందులను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రభుత్వం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ఇంటింటి సర్వే చేపట్టిందని ఎటువంటి బేసిజాలకు పోకుండా ప్రతి ఒక్కరూ తమ సమస్యలను వైద్యులకు తెలపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సిహెచ్ఒ సూపర్వైజర్లు మహేష్, శివ గౌరీ, కుమారి, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

రాష్ట్ర అర్చక సమాఖ్య సభ్యులుగా చెన్నకేశవయ్య

ప్రజాశక్తి - బి.కొత్తకోట

చెన్నకేశవయ్య

పట్టణానికి చెందిన డి.చెన్నకేశవయ్య దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని అర్చక సమాఖ్య సభ్యులుగా నియమితులయ్యారు. స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకుడిగా ఉన్న ఈయన సేవలను గుర్తించిన కీలకమైన రాష్ట్ర సమాఖ్యలో స్థానం కల్పిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ ఆదేశాలను జారీ చేశారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో కూడిన ఈ రాష్ట్ర సమాఖ్యలో ప్రతి జిల్లా నుంచి ఇద్దరి ప్రాతినిధ్యాన్ని కల్పించగా అందులో బి.కొత్తకోటకు చెందిన డి.చెన్నకేశవయ్యకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

టిబి రోగులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రాయచోటి లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ డాక్టర్ శ్యామసుందర్‌రెడ్డి, డాక్టర్ రెడ్డి కీర్తి దంపతుల ఆర్థిక సహకారంతో లక్కిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిబి రోగులకు పౌష్టిక ఆహారాన్ని బుధవారం అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలోఫర్‌బేగం మాట్లాడుతూ టిబి రోగాలను దూరం పెట్టకుండా వారికి కావాల్సిన ఆహారం సకాలంలో అందిస్తే వ్యాధి దూరమవుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. మందులతో పాటు సరైన ఆహారం తీసుకుంటే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో లయన్ అశోక్ రెడ్డి, లయన్ డాక్టర్ ఖదీర్ బాషా, డాక్టర్ జీవన్, టిబి యూనిట్ సూపర్వైజర్ హరి, లాబ్ సూపర్వైజర్ పి.గంగన్న,లాబ్ టెక్నీషియన్ ప్రసాద్ పాల్గొన్నారు.

టిబి రోగులకు నిత్యావసరాలు ఇస్తున్న శ్యామసుందర్‌రెడ్డి

రైతులకు రూ.30 కోట్ల రుణాలిచ్చాం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

సహకార సంఘం పరిధిలోని రైతులకు రూ.30 కోట్ల దీర్ఘకాలిక రుణాలను ఇచ్చామని లక్కిరెడ్డిపల్లి, మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రంరెడ్డి, పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వారవోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మద్దిరేవుల సహకార సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల అభివృద్ధి ఆత్మీయుడన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో 30 కోట్లు పైగా దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందించామన్నారు. గతంలో ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే బ్యాంకు రుణాలు ఇచ్చేదని, ప్రస్తుతం ఎకరాకు రెండు లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు అందిస్తుందని పేర్కొన్నారు. సహకార బ్యాంకు నుంచి రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి మళ్లీ కొత్త రుణాలు పొందాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఇఒలు రామకృష్ణయ్య, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు విజయ భాస్కర్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, రేపని వెంకటేష్, భూషణ, నాగార్జున, రవి, భీముడు పాల్గొన్నారు

యాజమాన్య పద్ధతులతోనే అధిక ఆదాయం

ప్రజాశక్తి-కలికిరి

యాజమాన్య పద్ధతులతోనే అదిక ఆదాయం పొందవచ్చు నని వ్యవసాయ అధికారిని మమతారెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి అన్నమయ్య జిల్లా పీలేరు, వాయల్పాడు డివిజన్ స్థాయి వ్యవసాయ శాఖ గ్రామ వ్యవసాయ ఉద్యాన అగ్రికల్చర్ సహాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పొలంబడి పంట యాజమాన్య పద్ధతులను విత్తన శుద్ధి విత్తన మోతాదు, యాంత్రికరణ పద్ధతులు, జీవన ఎరువులు మొదలగు వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ ద్వారా జరిగే మోసాలు అనవసర లోన్ యాప్ మోసాలు గురించి వివరించారు. కెవికె ఫైటింగ్స్ వరి వేరుశనగ పంటల తెగుళ్ల యజమాన్య పద్దతులను వివరించారు. కెవికె సైంటిస్ట్ శ్రీనివాసులు మాట్లాడుతూ టమోటాలు, తెగుళ్ల, పురుగు మందులు, రసాయన మందులు వాడకం గురించి తెలిపారు. డాక్టర్ రవి మాట్లాడుతూ సర్టిఫికేషన్ గురించి దాని అవశ్యకత గురించి తెలిపారు. ఏడిఏ శ్రీకాంత్ పిటిసి పొలంబడ మార్గదర్శకాలు, పంట యాజమాన్యాలు జిఏపి గురించి వివరించారు. ముఖ్యమైన అంశాలను ఆర్గానిక్ ఫార్మర్ సీడ్ సర్టిఫికేషన్ అవశ్యకతను ఏడిఏ మజ్జిద్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో పీలేరు నియోజవర్గంలో అన్ని మండలాల ఏడిఏలు, ఎంఏఓలు, కెవికె శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సీమ హక్కుల కోసం పోరాటం

ప్రజాశక్తి - కడప

శ్రీ బాగ్ వాడంబడిక ఒప్పందం చేసుకుని 85 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా సీమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరమెంతైనా ఉందని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కె సురేష్ బాబు పిలుపునిచ్చారు. కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో శ్రీబాగ్ ఒప్పందం చైర్మన్ ఆఫ్ కమిటీ కోటిరెడ్డి విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటాలు చేశారన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం వికేంద్రీకరణ కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆమోదం తెలిపారు అన్నారు. మూడు రాజధానుల ద్వారా ప్రతి ప్రాంతమూ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నారపు రెడ్డి సుబ్బారెడ్డి, సుభాన్‌బాష, తోట కృష్ణ , దేవి రెడ్డి ఆదిత్య ,నిత్యానంద రెడ్డి, కాల్ టాక్స్ హాఫీజుల్లా, సోహెల్ అహ్మద్, బంగారు నాగయ్య, బండి ప్రసాద్, షఫీ, కరిముల్లా పాల్గొన్నారు.

అనర్హుల ఓట్లను తొలగించాలి

ప్రజాశక్తి కడప అర్బన్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా నమోదైన అనర్హుల ఓట్లను తొలగించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్టీయు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఎం.విజయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌టియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో కొంతమంది అధికారులు ఎన్నికల కమిషన్ సూచించినలు, నిబంధనలు పాటించకుండా అనర్హులైన వారికి ఓటు హక్కు కల్పించేలా, ధృవీకరణ పత్రాలు జారీ చేయడం, ఎన్నికల అధికారులు వాటిని ఆమోదించడం సరికాదన్నారు. తప్పుడు ధరఖాస్తులను ఆమోదించిన అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, మనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకులందరూ జరుగుతున్న కుట్రలను గమనించి, ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమించాలని చెప్పారు. ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజాసంఘాలు బలపరుస్తున్న ఉద్యమనేతలు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులాంటి ఉద్యమనేతలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఇలియాస్ బాషా, యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మహేష్, కరీముల్లా, ఎఐటియుసి, సిఐటియు అనుబంధసంఘాల నాయకులు సుబ్రమణ్యం, బాదుల్లా, బషీరున్నిసా, విజయలక్ష్మి ,దస్తగిరి, మద్దిలేటి, మల్లికార్జున పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

మాసాపేటలో 70 ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్లను నగర పాలక సంస్థ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ కార్మికుల ఇళ్లను కూల్చివేయడం దారుణమని, నష్ట పరిహారం చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను కలసి సమస్యను విన్నవించారు. మాట్లాడారు. ఇక్కడ ప్రజలు కూలి, నాలి చేసుకుని జీవనం సాగించుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం హేయనీయమైన చర్య అని తెలిపారు. కనీసం నష్టపోయిన వారికి వేరే చోట స్థలముకానీ, ప్లాట్ కానీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేదని చెప్పారు. పేద దళితుల ఇళ్లు కాబట్టి నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తున్నారని విమర్శించారు. మునిసిపల్ సిబ్బందికి చుట్టుపక్కల ఎక్కడా కనీసం బాడుగకు ఇల్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పూర్తిగా ఇళ్లు కూల్చివేస్తే వారు ఎక్కడికి వెళ్లి నివాసముండాలని ప్రశ్నించారు. కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కమిషనర్ నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి మనోహర్, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకర రవి, నాయకులు సుబ్బారాయుడు, శ్రీధర్ బాబు, ప్రకాష్,శ్రీరామ్ పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ

ఎస్‌డబ్ల్యూపిసిలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యుపిసిలను పంచాయతీలకు ఆదాయ వనరులుగా ఉపోయగించుకోవాని అన్నమయ్య జిల్లా డిఎల్‌పిఒ నారాయణ అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ లోని ఎస్‌డబ్ల్యూ పిసిని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో సేకరించిన తడి పొడి చెత్తలను వేరుచేసి ఎస్‌డబ్ల్యూపిసిలో వేసుకోవాలన్నారు వ్యర్థ పదార్థాలతో పాటు వర్మి కంపోస్టింగ్ ఎరువుల కేంద్రంగా ఉపయోగించుకొని తద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఇఒపిఆర్‌డి ఉషారాణి, గ్రామ కార్యదర్శి నాగమణి, హరిత రాయబారులు పాల్గొన్నారు

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి- రామాపురం

మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ కర్ణపు సుబ్బారెడ్డి (82) బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సుబ్బారెడ్డి మరణ వార్త తెలుసుకున్న పలువురు నాయకులు నివాళులర్పించారు గతంలో సుబ్బారెడ్డి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండేవారని ఆయన వారసత్వంగా సోదరుడి కుమారుడు కర్ణపు విశ్వనాథరెడ్డి నేడు రాజకీయాల్లో రాణిస్తూ ప్రస్తుతం లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పం చులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌పై కేసు దుర్మార్గం

ప్రజాశక్తి- రామాపురం

రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రమేష్‌రెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయడం దుర్మార్గపు చర్య అని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి పోశాల వెంకటరమణ అన్నారు మండలంలోని చిట్లూరు దళితవాడలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సిలంటే ఆర్‌ఆర్ కుటుంబానికి ప్రత్యేక అభిమానం అన్నారు అలాంటి వారిపై రాజకీయ కక్షతో ఎస్సీ ఎస్టీ మోపడం అన్యాయం అన్నారు సమావేశంలో అన్నమయ్య జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు శ్రీనివాసులు, దర్బార్ వెంకటరమణ నాయుడు, గురయ్య, రెడ్డి శేఖర్, రవీంద్రబాబు నాగేంద్రబాబు, ప్రసాద్ పాల్గొన్నారు

సౌమ్యనాథ స్వామి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎండోమెంట్ అధికారి శివయ్య, ఇఒ కొండారెడ్డి, ఆలయ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్ అధ్యక్షతన లెక్కించారు. ఈ సందర్భంగా చైర్మన్ సౌమిత్రి చంద్రనాథ్ మాట్లాడుతూ భక్తులు వేసిన 3 నెలకు సంబంధించి కానుకలను లెక్కించగా రూ.6,00,674 నగదు, 11 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి భక్తుల రూపంలో వచ్చినట్లు తెలిపారు. ఈ డబ్బులను ఆలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గడికోట వెంకట సుబ్బారెడ్డి, అరిగే మణి, ఎస్ఐ మైనుద్దీన్, ఎఎస్ఐ నాయక్, భక్తులు పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక సిహెచ్‌సి ప్రభుత్వాసుపత్రిలో బుధవారం మదనపల్లె బ్లడ్ క్యాంప్ మెడికల్ ఆఫీసర్ అమరావతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ నీలోఫర్ భర్త మైనుద్దీన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ దంపతులు రక్త దానం చేశారు. రక్తదానమే మహాదానమని అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలను రక్షించేందుకు దోహదపడుతుందన్నారు. యువతీ యువకులు రక్తదానం చేయాలని కోరారు. ఈ శిబిరంలో 14 మంది రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, డాక్టర్లు వెంకటరామయ్య, ఆశాలత, షబానా ఫాతిమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న సర్పంచ్ నీలోఫర్ దంపతులు

క్రైం కార్నర్

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మురళీకృష్ణ

వ్యభిచార గృహంపై దాడి

- నిర్వాహకులు, ఇద్దరు విటులు అరెస్టు : సిఐ మురళీకృష్ణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వ్యభిచార గృహంపై దాడి చేసి, నిర్వాహకురాలితో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సిఐ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక టూ టౌన్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాటాడుతూ పట్టణంలోని చంద్ర కాలనీ గురుకుల పాఠశాల సమీపంలో నాగులరాళ్ల దగ్గర బుక్కే ముకేంద్రనాయక్ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో సెర్చ్ వారెంట్ తీసుకొని తమ సిబ్బందితో వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించామని పేర్కొన్నారు.ఈ దాడుల్లో అమ్మజాన్ కొద్ది కాలంగా ఇంటిని అద్దెకు తీసుకుని వాట్సాప్ ద్వారా అమ్మాయిల ఫోటోలను స్టేటస్‌గా పెట్టుకొని విటులను ఆకర్షించి వారి ద్వారా ఫోన్‌ఫే ద్వారా డబ్బులు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తునట్లు తెలిపారు. విటులు సాధిక్, గణేష్‌లను అరెస్టు చేశామన్నారు. ముగ్గురు బాధిత మహిళలను న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నామని తెలిపారు. పట్టణంలో ఎవరైనా కొత్త వ్యక్తులు ఇంటిని అద్దెకు అడిగినప్పుడు వారి వివరాలను పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నప్పుడు తమకు రహస్యంగా సమాచారం అందించాలన్నారు. దాడుల్లో మదనపల్లి టూటౌన్ ఎస్ఐ జి.చంద్రమోహన్ పాల్గొన్నారు.